### లంచగొండుల వివరాలు ఎసిబికి తెలపండి

ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్లు, లంచగొండితనానికి పాల్పడుతున్నట్లు ఎలాంటి సమాచారమున్నా అవినీతి నిరోధక శాఖకు తెలియజేయ వలసిందిగా ఎసిబి డైరెక్టర్ జనరల్ ప్రజలను కోరారు. సమాచారం అలందించిన వారుపేరు, వివరాలను గోప్యంగా ఉంచుతామని ఒక ప్రకటనలో తెలిపారు.

**వివరాలకు:**

డైరెక్టర్ జనరల్, అవినీతి నిరోధక శాఖ,
మొజంజాహి మార్కెట్ రోడ్, హైద్రాబాద్ -500 001
ఫోన్: (040) 2475132,



# దేశ టైమ్స్

DESHA TIMES
TELUGU DAILY
తెలుగు దినపత్రిక


### మధ్యప్రాచ్య శాంతి కోసం కలిసి పనిచేద్దాం

హైదరాబాద్: మధ్యప్రాచ్య శాంతి కోసం రష్యా -- చైనాలు ప్రతినబూనాయి. హర్మూజ్ జలసంధి మూసివేత అనంతరం ప్రాంతీయ స్థిరత్వానికి, ఇంధన సరఫరా గొలుసుకు ప్రమాదం కలిగించే పరిస్థితిని ఖండించడానికి, ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఒత్తిడి తేవడానికి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో తమ పదవులను ఉపయోగించుకోవాలని రష్యా-చైనాలకు చెందిన ఇద్దరు దౌత్యవేత్తలు అంగీకరించారు. వ్యూహాత్మక అంశాలపై రష్యాతో నిరంతర సంప్రదింపులు కొనసాగించడానికి తమ దేశం సిద్ధంగా ఉందని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి తెలిపారు. రష్యా- చైనాలు చేసే ఉమ్మడి ప్రయత్నాల ద్వారా ప్రాంతీయ శాంతిని నెలకొల్పడం, స్థిరత్వాన్ని పరిరక్షించడమే తమ ప్రధాన లక్ష్యాలని వాంగ్‌యి అన్నారు. మధ్యప్రాచ్యంలో నెలకొన్న సంఘర్షణ విస్తరణను నివారించడానికి, ఈ ప్రాంతంలోని దేశాల సమగ్రతను కాపాడటానికి రెండు ప్రధాన శక్తులు కలిసి రావడం.. వాటి ప్రభావం చాలా కీలకం. ఈ నేపథ్యంలో రష్యా- చైనాలు ప్రాంతీయ శాంతికి, ఉద్రిక్తతలు తగ్గించడానికి ప్రయత్నిస్తున్నాయి.


నల్లగొండ సంపుటి:16 సంచిక:81 ఎడిటర్: సయ్యద్ పాష 07-04-2026 మంగళవారము పేజీలు :8 వెల:1/-


# బాసర ఆలయానికి మహర్దశ

## - రూ.225 కోట్లతో అభివృద్ధి పనులకు సీఎం భూమిపూజ



నిర్మల్ : నిర్మల్ జిల్లా బాసరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సాగింది. ఆయన కుటుంబంతో కలిసి బాసరలోని శ్రీజ్ఞాన సరస్వతీ దేవి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు, ఆలయ అధికారులు సీఎంకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం దంపతులు తమ మనవడు రియాన్ష్?కు అక్షరాభ్యాసం చేయించారు. బాసర ఆలయ విస్తరణ అభివృద్ధి పనులకు భూమిపూజ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి, కొండా సురేఖ, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. మాస్టర్? ప్లాన్?ను రూపొందించిన అధికారులు : బాసరలోని జ్ఞాన సరస్వతి దేవాలయ విస్తరణ పనులను చేసేందుకు అధికారులు రూ. 225 కోట్లతో మాస్టర్‌ప్లాన్ రూపొందించారు. ఈ ప్లాన్‌లో ఆలయ పునరాభివృద్ధి నమూనాలోని ఒక భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదివారమే విడుదల చేసింది. బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి గర్భాలయం, అర్ధ మండపం, రాజ గోపురం, ఇతర గోపురాలు, మాడ వీధులు, కోనేరు, ఉత్తర ద్వారాల అభివృద్ధి నిర్మాణాలకు సంబంధించి అనుమతులను శృంగేరి పీఠం నుంచి తీసుకున్నారు. వారి సూచనలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్‌ను అధికారులు రూపొందించారు. ప్రస్తుతం 2 వేల చదరపు అడుగుల్లో ఉన్న గర్భాలయం, అర్ధ మండపాన్ని 5 వేల చదరపు అడుగులకు విస్తరించనున్నారు. ఉత్తరం వైపు 9 అంతస్తుల రాజగోపురం, మిగిలిన మూడు దిక్కుల్లో 7 అతంస్తుల గోపురాలు, 33 అడుగుల వెడల్పుతో నాలుగు దిక్కుల మాడ వీధులు, ఉత్తర ద్వారాలను అభివృద్ధి చేయనున్నారు. ధ్యానం చేసుకునేలా మందిరం : ఆలయ విస్తీర్ణాన్ని 20 వేల చదరపు అడుగుల నుంచి 62 వేల చదరపు అడుగులకు విస్తరించనున్నారు. ఆలయంలో ప్రతి నిర్మాణంలో అద్భుత శైలిని కలిగిన శిలలను ఉపయోగించనున్నారు. 6 వేల మంది భక్తులకు ఫీడింగ్ రూమ్, ఫుడ్ స్టాల్స్, శౌచాలయాలు తదితర వసతులతో 70 వేల చదరపు అడుగులతో క్యూ కాంప్లెక్స్‌లు నిర్మాణం చేస్తారు. 200 మంది ఏకకాలంలో కూర్చొని ధ్యానం చేసుకునేలా పెద్ద మందిరం, 20 వేల చదరపు అడుగుల విస్తీర్ణంతో వంటశాల, భోజన శాలలు, ప్రసాద విక్రయ కౌంటర్లు సహా ఈశాన్య దిక్కున మంచినీటి కోనేరు, తూర్పు దిక్కున ఆధ్యాత్మికత పరిఢవిల్లేలా తోరణాలు, సమాచార కేంద్రం, దేవాలయానికి ఉత్తర, తూర్పు దిక్కుల్లో విశాలమైన రోడ్ల అభివృద్ధి చేయనున్నారు. శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో బిజీ బిజీ : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కల పర్యటిస్తున్నారు. బజార్‌హత్నూర్ మండలం పిప్రిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్‌కు 3 ఏళ్లు పూర్తైన సందర్భంగా సభ నిర్వహిస్తిన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. జైనథ్‌లో రూ.20 కోట్లతో నిర్మించిన గురుకుల పాఠశాల బాలుర భవనం, ఆదిలాబాద్‌లో మైనారిటీ గురుకుల బాలికల విద్యాలయం, సిరికొండ నుంచి ఇంద్రవెల్లి వరకు నిర్మించిన లాంగ్ స్పాన్ బ్రిడ్జిలను ప్రారంభోత్సవం చేశారు. పిప్పిరి ఎత్తిపోతల పథకం, తేజపూర్ ఎత్తిపోతల పథకం, బుగ్గారం ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపన చేశారు. ఆదిలాబాద్ గ్రామీణ మండలం లాండసాంగి చెక్‌డ్యాం, బోథ్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ భవనం, పొచ్చరలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణం, నాగోబా ఆలయ సుందరీకరణ అభివృద్ధి పనులకు రూ.20.40 కోట్లు, లక్కారంలో ఐటీడీఏ ఉట్నూర్ నూతన భవన నిర్మాణం, ఇచ్చోడ నుంచి డెడ్రా వరకు రూ.30 కోట్లతో నిర్మించనున్న రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు.

# బీజేపీలో చేరిన టెన్నిస్ దిగ్గజం



కోల్‌కతా: భారత టెన్నిస్ దిగ్గజం బీజేపీ నేత లియాండర్ పేస్ కు ఎక్స్ కేటగిరీ భద్రత కల్పించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ విషయాన్ని కేంద్ర హోంమంత్రిత్వశాఖ వెల్లడించింది. త్వరలో ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని తెలిపింది. పశ్చిమబెంగాల్ సహా నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో లియాండర్ పేస్ ఇటీవల బీజేపీ లో చేరారు. ఈ క్రమంలో పేస్ భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం పేర్కొన్నది. ఇందులోభాగంగా సీఐఎస్ఎఫ్ సిబ్బందిని నియమించనున్నట్లు తెలుస్తున్నది. అయితే బీజేపీలో చేరిన వారం రోజుల్లోనే కేంద్రం ఆయనకు ఎక్స్ కేటగిరీ భద్రత కల్పించడం గమనార్హం. కోల్‌కతాలో పుట్టిన లియాండర్ పేస్.. దిగ్గజ టెన్నిస్ క్రీడాకారుడిగా గుర్తింపు పొందారు. తన కెరీర్‌లో ఏకంగా 18 గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలిచారు. అందులో 10 మిక్స్‌డ్ డబుల్స్‌లో, 8 పురుషుల డబుల్స్‌లో నెగ్గారు. లియాండర్ పేస్ 2021లో తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. అప్పుడు ఆయన టీఎంసీ తరపున ప్రచారం చేశారు. ఇటీవల బీజేపీలో చేరారు. బెంగాల్‌కు రెండు దఫాలుగా ఏప్రిల్ 23, ఏప్రిల్ 29న ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఫలితాలు వెల్లడికానున్నాయి.

# ఫుడ్ కల్తీ చేస్తే జైలుకే..




హైద్రాబాద్: హైదరాబాద్‌లోని జలవిహార్ వద్ద నిర్వహించిన 'ఫుడ్ సేఫ్టీ అవేర్‌నెస్ వాకథాన్' ఆహార భద్రతపై ప్రజల్లో చైతన్యం నింపడమే కాకుండా, కల్తీకి పాల్పడే వారిపై ప్రభుత్వం తీసుకోబోయే కఠిన చర్యలకు వేదికైంది. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఈ వాకథాన్‌ను ప్రారంభించి, స్వయంగా విద్యార్థులు మరియు అధికారులతో కలిసి నడిచారు. జలవిహార్ నుండి ఐమ్యాక్స్ పక్కనున్న హెచ్ఎండీఏ గ్రౌండ్స్ వరకు సుమారు వెయ్యి మంది విద్యార్థులు, యువతతో కలిసి మంత్రి నడిచారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, పోలీస్ కమిషనర్ సజ్జనార్, ఫుడ్ సేఫ్టీ కమిషనర్ సంగీత సత్యనారాయణ మరియు హైదరాబాద్ కలెక్టర్ హరిచందన పాల్గొన్నారు. హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో జరిగిన ముగింపు సమావేశంలో మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆహార పదార్థాలను కల్తీ చేస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆడుకునే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాలను ప్రయోగిస్తామని స్పష్టం చేశారు. డ్రగ్స్ నిర్మూలనకు EAGLE వ్యవస్థ ఉన్నట్టే, ఫుడ్ సేఫ్టీ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు త్వరలోనే ఒక ప్రత్యేక వ్యవస్థను తీసుకురానున్నట్లు వెల్లడించారు. నిజామాబాద్, హన్మకొండ, మహబూబ్‌నగర్‌లలో ?15 కోట్ల వ్యయంతో 3 కొత్త రీజినల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. గత రెండేళ్లలో 11,000కు పైగా తనిఖీలు నిర్వహించామని, కొత్తగా 24 మంది ఫుడ్ ఇన్‌స్పెక్టర్లను నియమించడంతో పాటు 5 మొబైల్ టెస్టింగ్ వాహనాలను అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు. "ఈట్ రైట్ -- స్టే హెల్తీ" అనే నినాదంతో ప్రతి పౌరుడికి సురక్షితమైన ఆహారం అందడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వివరించారు.

# కరీంనగర్‌లో కవల పిల్లల హత్య

# కన్నతండ్రితో సహా నలుగురు అరెస్ట్




కరీంనగర్,: సొంత బిడ్డలనే కాలయముడిలా మారి బావిలో ముంచి చంపిన దారుణ ఘటనలో కన్నతండ్రితో పాటు అతనికి సహకరించిన కుటుంబ సభ్యులను కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆస్తిపై మక్కువతో, ఆడపిల్లలనే వివక్షతో ఈ దారుణానికి ఒడిగట్టినట్లు విచారణలో వెల్లడైంది. కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీనగర్ నివాసి కచ్చు శ్రీశైలం (28), ప్రతిమ మెడికల్ కాలేజీలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. 2020లో మౌనికతో ఇతనికి వివాహం కాగా, 2022లో వీరికి కవల ఆడపిల్లలు గీతంశి, గీతన్విక జన్మించారు. అయితే మొదటి నుండి మగపిల్లవాడు కావాలని కోరుకున్న శ్రీశైలంకు, ఆడపిల్లలు పుట్టడం ఇష్టం లేదు. సుమారు 2 కోట్ల విలువైన ఆస్తి ఆడపిల్లల పెళ్లిళ్లకే సరిపోతుందని భావించిన శ్రీశైలం, తన తల్లిదండ్రులు అశోక్, లావణ్య మరియు తమ్ముడు రాకేష్‌తో కలిసి పిల్లలను అడ్డు తొలగించుకోవాలని పథకం వేశాడు. ఏప్రిల్ 3న, పథకం ప్రకారం నిందితుడు శ్రీశైలం తన భార్యను ఇంట్లోనే ఉండమని చెప్పి, బలవంతంగా ఇద్దరు కుమార్తెలను మోటార్ సైకిల్‌పై పొలం వద్దకు తీసుకెళ్లాడు. చుట్టుపక్కల ఎవరూ లేని సమయం చూసి, నలుగురు నిందితులు ముందుగా అనుకున్న ఒప్పందం ప్రకారం, శ్రీశైలం ఇద్దరు చిన్నారులను వ్యవసాయ బావిలోకి తోసివేశాడు. నీటిలో మునిగిపోతున్న గీతంశి ప్రాణాల కోసం కొట్టుమిట్టాడుతుండగా, తనే బావిలోకి దిగి ఆమెను నీటిలో ముంచి ఊపిరాడకుండా చేసి చంపేశాడు. అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు, పిల్లలను కాపాడబోతున్నట్లుగా నటిస్తూ కేకలు వేశాడు. విచారణ నిందితుడి ప్రవర్తనపై అనుమానం వచ్చిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. రూరల్ సి.ఐ. నిరంజన్ రెడ్డి నేతృత్వంలో దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితులు గోపాల్ పూర్‌లో తలదాచుకున్నట్లు గుర్తించారు. ఆదివారం ఏప్రిల్ 5 మధ్యాహ్నం నిందితులను అదుపులోకి తీసుకోగా, వారు తమ నేరాన్ని అంగీకరించారు. ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించిన రూరల్ ఏసీపీ విజయ కుమార్, సి.ఐ. నిరంజన్ రెడ్డి మరియు సిబ్బందిని కరీంనగర్ సి.పి. గౌష్ ఆలం అభినందించారు.

# బండి సంజయ్‌పై ప్రభుత్వ విప్ వీరేశం ఫైర్



హైదరాబాద్, : కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై ప్రభుత్వ విప్ వేముల వీరేశం తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. బండి సంజయ్‌కు పని చేయడం చేతకాకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి పని చేయాలని హితవుపలికారు. సీఎం రేవంత్‌పై బండి సంజయ్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ప్రభుత్వ విప్ పేర్కొన్నారు. దక్షిణాది నుంచి కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్.. ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగనివ్వమని చెప్పకుండా.. సీఎంపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశభక్తి తనకే ఉన్నట్లు బండి సంజయ్ మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ వ్యాఖ్యలు చేశారు. దేశం కోసం త్యాగాలు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. గాంధీ కుటుంబం దేశం కోసం రక్తాన్ని ధారపోసిందన్నారు. అలాంటి చరిత్ర ఉన్న పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ అని వెల్లడించారు. పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని ప్రజల తరఫున సీఎం రేవంత్ మాట్లాడుతున్నారని ఆయన చెప్పారు. సీఎం మాటలకు బీజేపీ నాయకులు భయపడుతున్నారని అన్నారు. తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచిన బండి సంజయ్.. ఈ ప్రాంత ప్రజలకు న్యాయం జరిగేలా పనిచేయాలని సూచించారు. వాస్తవాలు మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అవాకులు చెవాకులు మాట్లాడొద్దని ప్రభుత్వ విప్ వేముల వీరేశం హెచ్చరించారు.

# వంద శాతం హామీల అమలు



హైద్రాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో మేనిఫెస్టో రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. అన్ని వర్గాలను ఆకట్టుకునేలా కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ప్రకటించగా ప్రజలు ఆ పార్టీకి పట్టం కట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పలు గ్యారంటీలను అమలు చేసింది. అందులో ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మీ ఫ్రీ బస్ జర్నీ, రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు ఉచిత కరెంట్, రైతు రుణమాఫీ వంటి ఉన్నాయి. అయితే ఈ ఆరు గ్యారంటీల్లో ఒకటైన కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం హామీ ఇప్పటి వరకు నెరవేర్చలేదు. కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ప్రతిసారి తులం బంగారం హామీపై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు గడుస్తున్నా ప్రధానమైన హామీలు అమలు చేయకుండా మొండి చేయి చూపించిందని విమర్శలు గుప్పిస్తున్నాయి. ఇటీవల బండి సంజయ్ సైతం సీఎం రేవంత్ రెడ్డికి ఆరు గ్యారంటీల అమలుపై సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో హామీల అమలుపై తాజాగా ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కీలక కామెంట్స్ చేశారు. తాము ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో మెజార్టీ హామీలు అమలవుతున్నాయని చెప్పారు. మిగతావి కూడా త్వరలోనే అమలు చేయనున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేయబోతున్నామన్నారు. తులం బంగారం హామీ కూడా త్వరలోనే అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. తమ ఐదేళ్ల పదవీకాలం ముగిసేలోపు హామీలన్నీ అమలు చేస్తామన్నారు. ఆ తర్వాతే ప్రజల వద్దకు వెళ్లనున్నట్లు స్పష్టం చేశారు. తమ ఎన్నికల మేనిఫెస్టోలో 420 హామీలు లేవని అన్నారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కావాలనే ఆ నంబర్ చెప్పి ప్రజలను పక్కదారి పట్టించేలా ప్రయత్నిస్తోందని ఫైరయ్యారు. బీఆర్ఎస్?కు ప్రజలను ఏ రకంగా పక్కదారి పట్టించాలనే జిమ్మిక్కు బాగు తెలుసునని అన్నారు. తాము చాలా ప్రాక్టికల్‌గా ఉంటూ ప్రజలకు ఆచరణ యోగ్యమైన హామీలు, పథకాలు అమలు చేస్తామని చెప్పారు. కొంచెం ఆలస్యం అయినా ప్రజలకు ఇచ్చిన అన్నీ హామీలు వంద శాతం నెరవేర్చేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. ఇక సీఎం రేవంత్ రెడ్డికి సీనియర్ మంత్రులకు మధ్య విభేదాలు ఉన్నాయనే ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని అన్నారు. సీఎం కెప్టెన్?గా ముందుకు వెళ్తున్నారని కేబినెట్ మంత్రులంతా ముఖ్యమంత్రితో సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేస్తున్నామని చెప్పారు. పీసీసీ రేస్?లో శ్రీధర్ బాబు ఉన్నారని జరుగుతున్న ప్రచారంపైనా క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ పార్టీని సమర్థవంతంగా నడిపిస్తున్నారని అన్నారు. తాము అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే అది తట్టుకోలేక ప్రతిపక్షాలు కాళ్లలో కట్టెలు పెట్టే ప్రయత్నం చేస్తోందని ఫైరయ్యారు. ఇది సరైంది కాదని శ్రీధర్ బాబు హితవు పలికారు.

## తెలుగు రాష్ట్రాల్లో పడిపోయిన ఉల్లిపాయల ధరలు..

హైద్రాబాద్: ఉల్లిపాయలు లేనేది వంటిల్లో ఏ పని జరగదు. ఏ కూర వండాలన్నా ఉల్లి అనేది తప్పనిసరి. ఇవి లేకపోతే ఏ కూరకు టెస్ట్ రాదు. వంటల్లో ఉల్లికి అంతటి ప్రాధాన్యత ఉంది. అందుకే ఉల్లి ధరలు పెరిగితే సామాన్యులందరినీ ప్రభావితం చేస్తోంది. ఉల్లి ధరలు గతంలో కేజీ రూ.100కిపైగా పలికి రికార్డ్ సృష్టించిన రోజులు ఉన్నాయి. అయితే ప్రస్తుతం ఉల్లి ధరలు భారీగా పడిపోయాయి. గల్ఫ్ దేశాల్లో యుద్ధ పరిస్థితుల క్రమంలో ఇక్కడి నుంచి ఎగుమతులు నిలిచిపోయాయి. దీని వల్ల సరఫరా పెరగడంతో ధరలు తగ్గుముఖం పట్టాయి. దీంతో గిట్టుపాటు ధర లేక రైతులు నష్టపోతున్నారు. పంటకు మద్దతు ధర లేక తెలుగు రాష్ట్రాల్లో రైతులు లబోదిబోమంటున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో రూ.100కు 8 కిలోల ఉల్లిపాయలు మార్కెట్లలో ఇస్తున్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్‌లో నెల క్రితం క్వింటా ఉల్లి రూ.2 వేలు ఉండగా.. ఇప్పుడు రూ.800 నుంచి 1400కి చేరుకున్నాయి. దీంతో పండించిన పంటకు ధర లేకపోవడంలో రైతులు తీవ్ర నష్టాల పాలవుతున్నారు. ఇక ధర లేకపోవడం, కనీసం ప్రయాణ ఖర్చులకు కూడా సరిపోకపోవడంతో రోడ్ల పక్కన పడేసి వెళ్లిపోతున్నారు. కనీసం పోలం నుంచి మార్కెట్‌కి తరలించేందుకు అయ్యే రవాణా ఖర్చులకు సరిపోయేంత కూడా రావడం లేనది బాధపడుతున్నారు. ఇక ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం వల్ల టమాటా దిగుమతులు కూడా తగ్గిపోయాయి. దీంతో నిల్వ పెరగడం వల్ల వాటి ధరలు కూడా పడిపోయాయి. ప్రస్తుతం కేజీ టమాటా రూ.10కే లభిస్తోంది. టామాటా పంట వేసిన రైతులకు ఆదాయం రాకపోవడంతో నిరాశ చెందుతున్నారు. పశువులకు మేతగా వీటిని వేస్తున్నారు. ట్రాక్టర్లలో తీసుకొచ్చి పశువులకు మేతగా వేసి వెళ్లిపోతున్నాయి. కొంతమంది రోడ్ల పక్కనే పడేసి వెళ్లిపోతున్నారు. యుద్ధం ఎఫెక్ట్ దేశంలోని రైతులపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. దిగుమతులకు ఆటంకం కలగడంతో రైతులకు నష్టం జరుగుతోంది. ధరలు ఇప్పట్లో పెరిగే అవకాశం లేకపోవడంతో ఉల్లి, టమాటా రైతులకు ఈ ఏడాది నష్టాలు తప్పడం లేదు. దీంతో ప్రభుత్వాలు స్పందింది తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. కనీసం మద్దతు ధర కూడా పలకడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# దేశ టైమ్స్

## సంపాదకీయం

## పేదలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి సామాజిక న్యాయం కోసం పాటుపడ్డారు...

బాబు జగ్జీవన్ రామ్  భారతదేశంలోని ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సంస్కర్త మరియు గొప్ప రాజకీయ నాయకుడు. ఆయన 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రంలోని ఒక చిన్న గ్రామంలో జన్మించారు. చిన్ననాటి నుంచే ఆయనకు సమానత్వం, న్యాయం వంటి విలువలపై ఆసక్తి ఉండేది.బాబు జగ్జీవన్ రామ్ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. మహాత్మాగాంధి ప్రభావంతో ఆయన అహింసా మార్గాన్ని అనుసరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాల్లో పాల్గొని జైలు శిక్షలను కూడా అనుభవించారు.స్వాతంత్ర్యం తరువాత ఆయన భారత ప్రభుత్వంలో అనేక ముఖ్యమైన పదవులను నిర్వహించారు. ముఖ్యంగా రక్షణ శాఖ మంత్రిగా పనిచేసి దేశ భద్రతకు విశేష కృషి చేశారు. అలాగే పేదలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి సామాజిక న్యాయం కోసం పాటుపడ్డారు.బాబు జగ్జీవన్ రామ్ జీవితమంతా ప్రజాసేవకే అంకితమైంది. ఆయన నిజాయితీ, కష్టపడి పని చేసే స్వభావం, సమానత్వం పట్ల నిబద్ధత ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాయి. భారతదేశ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి.బాబు జగ్జీవన్ రామ్ భారతదేశానికి చెందిన గొప్ప నాయకుడు. ఆయన 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రంలో జన్మించారు. చిన్నప్పటి నుంచే ఆయనకు సమానత్వం, న్యాయం మీద ఆసక్తి ఉండేది.ఆయన మీుఫ్రఫ్మీు +ఖఅనస్త్రఖ ప్రభావంతో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. దేశానికి స్వేచ్ఛ రావాలని అనేక ఉద్యమాల్లో పాల్గొని జైలు శిక్షలు కూడా అనుభవించారు.స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆయన ప్రభుత్వంలో ముఖ్యమైన పదవుల్లో పనిచేశారు. ముఖ్యంగా రక్షణ శాఖ మంత్రిగా పనిచేసి దేశానికి సేవ చేశారు. పేదల అభివృద్ధి కోసం, వెనుకబడిన వర్గాల కోసం ఎంతో కృషి చేశారు.బాబు జగ్జీవన్ రామ్ జీవితమంతా ప్రజల సేవకే అంకితం చేశారు. ఆయన నిజాయితీ, కష్టపడి పని చేసే స్వభావం అందరికీ ఆదర్శంగా నిలుస్తాయి. ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివి.బాబు జగ్జీవన్ రామ్  భారతదేశానికి చెందిన ప్రముఖ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు మరియు సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడు. ఆయన 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రంలోని ఒక చిన్న గ్రామంలో జన్మించారు. ఆయన కుటుంబం సాధారణ స్థితిలో ఉండేది. చిన్నప్పటి నుంచే ఆయనకు చదువుపై ఆసక్తి ఎక్కువగా ఉండేది. చదువులో మంచి ప్రతిభ చూపుతూ, తన కృషితో ముందుకు సాగారు.ఆయన చిన్న వయసులోనే సమాజంలో ఉన్న అసమానతలను గమనించారు. ముఖ్యంగా వెనుకబడిన వర్గాలపై జరుగుతున్న అన్యాయాన్ని చూసి చాలా బాధపడ్డారు. అందుకే సమానత్వం కోసం పోరాడాలని నిర్ణయించుకున్నారు. చదువు పూర్తయ్యాక ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్లారు.బాబు జగ్జీవన్ రామ్ గారు మీుఫ్రఫ్మీు +ఖఅనస్త్రఖ ప్రభావంతో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. అహింసా మార్గాన్ని అనుసరిస్తూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన అనేక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. ఈ క్రమంలో ఆయన అనేకసార్లు జైలు శిక్షలను కూడా అనుభవించారు. అయినప్పటికీ ఆయన తన లక్ష్యాన్ని వదల్లేదు. దేశానికి స్వాతంత్ర్యం రావాలని అంకితభావంతో పనిచేశారు.1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత బాబు జగ్జీవన్ రామ్ గారు దేశ అభివృద్ధికి తన సేవలను కొనసాగించారు. ఆయన కేంద్ర ప్రభుత్వంలో అనేక ముఖ్యమైన పదవులను నిర్వహించారు. ముఖ్యంగా రక్షణ శాఖ మంత్రిగా పనిచేసి దేశ భద్రతకు కృషి చేశారు. ఆయన నిర్ణయాలు దేశానికి మేలు చేసే విధంగా ఉండేవి.అలాగే ఆయన రైతులు, కార్మికులు, పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ చూపించారు. సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు ఉండాలని ఆయన విశ్వసించారు. అందుకే సామాజిక న్యాయం కోసం జీవితాంతం కృషి చేశారు.బాబు జగ్జీవన్ రామ్ గారి వ్యక్తిత్వం చాలా గొప్పది. ఆయన నిజాయితీ, క్రమశిక్షణ, కష్టపడే స్వభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శం. ఆయన ఎప్పుడూ ప్రజల కోసం ఆలోచిస్తూ, వారి సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నించేవారు. నాయకుడిగా మాత్రమే కాకుండా మంచి మనిషిగా కూడా పేరు పొందారు.ఆయన చేసిన సేవలను గుర్తించి దేశ ప్రజలు ఆయనను గౌరవంగా చూసుకుంటారు. బాబు జగ్జీవన్ రామ్ గారి జీవితం మనకు ఎన్నో పాఠాలు నేర్పుతుంది. కష్టపడితే ఏదైనా సాధించవచ్చని, సమాజం కోసం పనిచేయడం మన కర్తవ్యం అని ఆయన జీవితం ద్వారా తెలుస్తుంది.మొత్తానికి, బాబు జగ్జీవన్ రామ్ గారు భారతదేశానికి అమూల్యమైన సేవలు అందించిన గొప్ప నాయకుడు. ఆయన పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఆయన ఆలోచనలు, ఆదర్శాలు మనకు ఎప్పటికీ మార్గదర్శకంగా ఉంటాయి.

## నేర్చుకోవడమే న్యాయవ్యవస్థకు దిక్సూచి



హైద్రాబాద్: రాజ్యాంగం సజీవంగా ఉండాలంటే న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థలు తమ లక్ష్యాల విషయంలో ఏకీభవించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చెప్పారు. న్యాయవ్యవస్థలో మౌలిక సదుపాయాలనేవి ఐచ్ఛికం కాదనీ, అత్యవసరమేననీ, వాటిని బలోపేతం చేయటం తప్పనిసరి అని అన్నారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వాలు తమ వంతు కృషిని కొనసాగిస్తున్నాయని ప్రశంసించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని బుద్వేల్‌లో రాష్ట్ర హైకోర్టు జోన్-2 భవన నిర్మాణ పనులకు సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి జస్టిస్ సూర్యాకాంత్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ హైకోర్టు సముదాయం దేశంలో నే అత్యుత్తమ హైకోర్టుగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కోర్టు గదులు, పరిపాలనా భవనాలు, ఆర్కైవ్స్, నివాస మౌలిక సదుపాయాలు, శిక్షణా కేంద్రాలన్నింటినీ సకల సౌకర్యాలతో ఒకే ప్రాంగణంలో నిర్మించేందుకు ప్రభుత్వం సంకల్పించటం అభినందనీయమన్నారు. న్యాయవ్యవస్థ తన సొంత నిబంధనల ప్రకారం, తన సొంత పరిధిలో పనిచేస్తుందని చెప్పారు. మనం సిద్ధాంతం నుంచి ఆచరణలోకి మారినప్పుడు సంస్థాగత స్వయం సమృద్ధి ఇలాగే ఉంటుందనీ, నేర్చుకోవడం మానేస్తే న్యాయవ్యవస్థ పరిణామం చెందడం కూడా ఆగిపోతుందని వివరించారు. హైకోర్టు ఆడిటోరియంలో జిల్లాల న్యాయ సదస్సులు, శిక్షణా కార్యక్రమాలు, పౌరుల కోసం న్యాయ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. మూడు అంతస్తుల్లో నిర్మిస్తున్న సెంట్రల్ రికార్డ్ రూమ్ కూడా అంతే ముఖ్యమైనదనీ, భద్రపరిచిన, అందుబాటులో ఉన్న పూర్వ తీర్పులు, ఆ తర్వాత వచ్చే ప్రతి తీర్పునూ బలోపేతం చేస్తాయని చెప్పారు. దీనికి తగినంత ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఇవ్వటం హర్షణీయమంటూ ప్రభుత్వ ప్రణాళికను ప్రసంసించారు. సుస్థిర మౌలిక సదుపాయాలను మొదటి నుంచే డిజైన్‌లో పొందుపరిచారన్నారు. ఈ భవనం తరతరాల న్యాయమూర్తులకు, వ్యాజ్యదారులకు సేవలందించే ప్రాంగణం కాబట్టి ఈ భూమిని గౌరవించాలని సూచించారు. కొత్త భవనం కోసం వందెకరాలు కేటాయించడమేగాకుండా, ఈ ప్రాజెక్టుకు రూ.2,500 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సీజేఐ ధన్యవాదాలు తెలిపారు. రాబోయే వందేండ్ల పాటు సేవలందించేలా రూపొందించిన ఈ కొత్త హైకోర్టు ప్రాంగణం రెండేండ్లలో పూర్తవుతుందని చెప్పారు. 2024లో శంకుస్థాపన చేసిన జోన్-1 పురోగతిపై సంతృప్తిని వ్యక్తం చేస్తూ, జోన్-2 కూడా మరో కీలకమైన మైలురాయిగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు పీఎస్ నరసింహ, ఉజ్జల్ భూయాన్, ఎస్వీ భట్టి, అలోక్ అరధే, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్‌కుమార్ సింగ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, రోడ్లు, భవనాల శాఖ సెక్రెటరీ వికాస్‌రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌జీ కర్ణన్, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఈ భవన నిర్మాణ డ్రాయింగ్‌లు, కోర్టు నమూనాలను సీజేఐ, సీఎం తదితరులు పరిశీలించారు.కోర్టును నిర్మిస్తే ఒక పవిత్ర స్థలాన్ని నిర్మించినట్టే. గుడి, మసీదు, చర్చి కంటే ఎక్కువగా అన్ని మతాల వారందరికీ ఇది ఒక పవిత్రమైన ప్రదేశం. తన ప్రజా జీవితంలో ఈ శంకుస్థాపన సందర్భాన్ని ఒక అరుదైన, చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తుంది. ఏ నాయకుడి జీవితంలోనైనా కోర్టు సముదాయాన్ని నిర్మించటమనేది అరుదుగా జరుగుతుంది. శాసన, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలు స్వయంప్రతిపత్తితో, పరస్పర ఆధారితాలుగా గౌరవంతో పనిచేస్తాయి. సామాన్య పౌరుడు న్యాయం కోసం తట్టే చివరి ద్వారం, ఆఖరి ఆశ్రయం న్యాయస్థానమే. నూతన హైకోర్టు సముదాయం న్యాయానికి ప్రతీకగా, ప్రజాస్వామ్యానికి క్రియాశీల జీవనాడిగా నిలవాలి. రాబోయే వందేండ్లపాటు పేదలు, బలహీనులు, గొంతులేనివారు, అణగారిన వారు తమ వాణిని వినిపించుకోవడానికి వీలుగా ఈ న్యాయ దేవాలయం తన సేవలందించాలి. ప్రజాస్వామ్య విలువలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. న్యాయవ్యవస్థకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించటమనేది కార్యనిర్వాహకవర్గం ముఖ్యమైన బాధ్యత. కోర్టులోని అన్ని విభాగాలు పరస్పర గౌరవంతో కలిసికట్టుగా పనిచేయాలి. ఘర్షణలకు దూరంగా ఉండాలి. తీర్పులు, తీర్మానాలకే కాకుండా, న్యాయవ్యవస్థ పరిశీలనలు, అభిప్రాయాలను కూడా గౌరవిస్తాం. హైదరాబాద్‌లోని ప్రస్తుత హైకోర్టు భవనానికి చారిత్రకంగా ఎంతో ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఉన్నప్పటికీ అది వ్యాజ్యదారులు, న్యాయవాదులు, సిబ్బంది అవసరాలను మున్ముందు తీర్చలేవు. అందువల్లే అత్యాధునిక ప్రాంగణాన్ని నిర్మించేందుకు సంకల్పించాం.

## ఒక్క ఎకరం పంట కూడా ఎండిపోవద్దు



హైద్రాబాద్: రాష్ట్రంలో యాసంగి వంటలు కొద్దిరోజుల్లోనే కోత దశకు రానున్నందున సాగునీటి కొరతతో ఒక్క ఎకరా వంట కూడా ఎండి పోకుండా చూడాలని ఉన్నతాధికారులను రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశంచారు. చివరి దశలో ఉన్న పంటలకు తగినంత సాగునీటిని అందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ విషయమై ఆయన అత్యవసర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ప్రధాన, మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించడంతో పాటు చెరువులు, జలాశయాల్లో పూడికతీతను వేగవంతం చేయాలని నిర్దేశించారు. పూడికతీత కోసం చెరువులు, జలాశయాలపై తక్షణ ప్రణాళికలు సిద్ధం చేయాలని, 30-40శాతం వరకు సిలింగ్ ఉన్న ప్రాజెక్టులను పునరుద్ధరించాలని ఆదేశించారు. పూడికత తీతద్వారా తీసిని మట్టిని రైతులకు ఉచితంగా అందించాలని, సహజ ఎరువుగా ఉపయోగించుకునేలా చూడాలన్నారు. యాసంగి పంటలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవడం తోపాటు తాగునీటి అవసరాలకు తగిన నిల్వలను కొనసాగించాలని ఆదేశించారు. చీఫ్ ఇంజనీర్లు అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించేందుకు ప్రత్యక్షంగా పర్యవేక్షణ కొనసాగించాలన్నా రు. అవసరమైతే తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలో సుమారు 6.30లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయని, ప్రస్తుతం ఎక్కువ భాగంలో కోతలు పూర్తయ్యాయని, ఇంకా సాగునీరు అవసరమైన పంటలకు తప్పనిసరిగా నీరందించాలని ఆదేశించారు. జూరాల ప్రాజెక్టులో ప్రస్తుతం 166 టిఎంసిల నీరు నిల్వ ఉందని, నారాయణపూర్ నుంచి మరో 0.5టిఎంసిలు వ అవకాశం ఉందని అధికారులు ఈ సందర్భంగా మంత్రి వివరించారు. ఈ నేపథ్యంలో జూరాల ప్రాజె మరమ్మతు పనులను యుద్ధ ప్రాతిపదికన పూ వేయాలని, బ్రిడ్జ్ కమ్ బ్యారెజి నిర్మాణంపై తూ నిర్ణయం తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. అదేవిధం సెంట్రల్ వాటర్, పవర్ రిసెర్చ్ స్టేషన్ ద్వారా మేడిగడ అన్నారం, సుందిళ్ల బ్యారేజి పునరుద్ధరణ విషయంజ జరుగుతున్న అధ్యయనాల పురోగతిని మంత్రి ఉత్తవె సమీక్షించారు. ఆయా జిల్లాల నీటిపారుదలశాఖ చీఫ్ ఇంజనీ క్షేత్రస్థాయిలో నిరంతరం అందుబాటులో ఉండాల అదేశాలు జారి చేశారు.

## మే 1 నుండి గిగ్ వర్కర్ల చట్టం అమలు

హైదరాబాద్ : రాష్ట్రంలోని లక్షలాది మంది గిగ్ వర్కర్ల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, మే 1 నుండి గిగ్ వర్కర్ల చట్టం అమలులోకి వస్తుందని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం ద్వారా రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం గిగ్ వర్కర్లకు కూడా వర్తిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ చట్టం ద్వారా ఏర్పాటు చేసే బోర్డులో ప్రభుత్వంతో పాటు గిగ్ వర్కర్ల యూనియన్ సభ్యులు కూడా ఉంటారని, అగ్రిగేటర్ల ఇష్టారాజ్యానికి అడ్డుకట్ట వేస్తూ, వారి నుంచి వసూలు చేసే 'సెస్' నిధులను కార్మికుల ఆరోగ్య, సామాజిక భద్రతకు వినియోగిస్తామని వివరించారు.

## క్షౌర వృత్తిపై పేటెంట్ హక్కు ఇవ్వాలి

హైద్రాబాద్: నాయి బ్రాహ్మణులకు సబ్సిడీ రుణాలు అందించాలని, కార్పొరేట్ వ్యవస్థను కట్టడి చేసేలా ప్రభుత్వం తమకు క్షౌరవృత్తి పై పేటెంట్ హక్కు కల్పించేలా చట్టం తీసుకురావాలని నాయి బ్రాహ్మణ సంఘం సీనియర్ నాయకుడు యాదగిరి నాయి ప్రభుత్వాన్ని కోరారు. ఆయన మాట్లాడుతూ...నాయి బ్రాహ్మణులు సామాజికంగా, ఆర్థికంగా వృత్తిపరంగా వివిధ రకాలుగా సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్పొరేట్ శైలి సెలూన్, ఆధునిక కార్పొరేట్ హెయిర్ సెలూన్‌లు పెరిగిపోవడంతో, సాంప్రదాయ చిన్న సెలూన్‌లు నడుపుకునే పరిస్థితి లేదన్నారు. నాయి బ్రాహ్మణుల ఆదాయం బాగా తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నామన్నారు. తమ వాళ్ళలోచాలామంది సాంప్రదాయ పద్ధతిలో చిన్న దుకాణాలు నిర్వహిస్తుంటారని. ఆధునిక పరికరాలు కొనుగోలు చేయడానికి, దుకాణాలను ఆధునీకరించడానికి అవసరమైన పెట్టుబడి లేకపోవడం తో ఇబ్బందులు పడుతున్నామన్నారు ప్రభుత్వం. తమకు ఆర్థిక సాయం అందించాలని కోరారు.సామాజిక వివక్ష ఇప్పటికీ కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో కుల వివక్ష, అంటరానితనం వంటి అంశాలు వృత్తిపరమైన జీవన ప్రమాణాలను దెబ్బతీస్తున్నాయి అని వాపోయారు. వృత్తిపరమైన ఆరోగ్య సమస్యలు వెంటాడుతున్నాయని తెలిపారు. రోజంతా నిలబడి పనిచేయడం, కత్తెరలు, రేజర్లతో నిరంతరం పనిచేయడం వల్ల నడుము నొప్పి, కళ్ల సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందని తెలిపారు ప్రభుత్వం హెల్త్ కార్డు మంజూరు చేయాలని కోరారు.వృత్తి మార్పులు ,కొత్త తరం యువత ఈ వృత్తిని కొనసాగించడానికి ఆసక్తి చూపడం లేదన్నారు. ఇతర ఉద్యోగాల వైపు వెళ్లడం వల్ల వృత్తిపరమైన వారసత్వం తగ్గుతోంది ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ గుర్తింపు, ఆర్థికసహాయం (రుణాలు)నాయి బ్రాహ్మణులకు చట్టపరమైన గుర్తింపు, వృత్తిపరమైన ఆధునీకరణకు ప్రభుత్వ పథకాలు సరిగ్గా అందడం లేదన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం నాయి బ్రాహ్మణ సంఘాల ను కలుపుకొని పోయి ప్రభుత్వాన్ని మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తిలో శిక్షణ తరగతులు,సబ్సిడీ ఋణాలు, ఉచిత విద్యుత్ బకాయిల మాఫీ, ఉచిత విద్యుత్ అమలు, ఆధునిక సలూన్‌ల ఏర్పాటుకు ఆర్థిక సహాయం కోరడానికి త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తామని తెలిపారు.

## ఎవరితోనూ పొత్తులు పెట్టుకోం

జనగామ : రాష్ట్రంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా.. బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని, ఎవరితోనూ పొత్తు పెట్టుకోదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు స్పష్టం చేశారు. జనగామ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా, ఎదుర్కొనేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉందని తేల్చి చెప్పారు. రాబోయే జీహెంఎంసీ ఎన్నికల్లో 3 మేయర్ స్థానాలను బీజేపీ తన ఖాతాలో వేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. గత మున్సిపల్ ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదని, ఆ వైఫల్యాలను సమీక్షించుకుని లోపాలను సవరించుకున్నామని వెల్లడించారు. ప్రపంచ దేశాలన్నీ యుద్ధభయంతో భయపడుతుంటే..దేశ ప్రజలు మాత్రం మోదీ నాయకత్వంలో ప్రశాంతంగా, సురక్షితంగా ఉన్నారని రాంచందర్ రావు అన్నారు. లాక్‌డౌన్ విధించే అవకాశమే లేదని తెలిపారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా, రాహుల్ గాంధీకి రూ.1000 కోట్లు ఇస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఆయన ఆరోపించారు. సీఎం మొదటగా ఆరు గ్యారెంటీలను అమలు చేసి, పరిపాలనపై దృష్టి సారించాలని సూచించారు. హైడ్రా పేరుతో ప్రభుత్వం సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తోందని, అధికారంలోకి వచ్చాక కూల్చివేతలే తప్ప చేసిన అభివృద్ధి శూన్యమని ఎద్దేవా చేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని చెప్పి, డొక్కు బస్సులను నడపడం వల్ల ఆర్టీసీ వ్యవస్థ కుప్పకూలిందని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో గ్యాస్ కొరత సృష్టించడం వెనక రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం ఉందని రాంచందర్‌రావు ఆరోపించారు.

# ఊ కొడతారా... బాకీ తీరుస్తారా



నందమూరి బాలకృష్ణ ప్రత్యేక పాత్రలు చేయడం చాలా అరుదు. చిరంజీవి, నాగార్జున, వెంకటేష్ క్యామియోలు చేశారు కానీ బాలయ్య మాత్రం వాటికి దూరంగా ఉంటూ వచ్చారు. కానీ మంచు ఫ్యామిలీకి ఒక్కటే మినహాయింపు ఇచ్చారు. మంచు మనోజ్ హీరోగా వచ్చిన ఊ కొడతారా ఉలిక్కి పడతారాలో మహారాజు పాత్ర, అందులోనూ దెయ్యం టచ్ ఉన్న క్యారెక్టర్ చేయడం ద్వారా అభిమానులకు స్వీట్ షాక్ ఇచ్చారు.అయితే ఆ సినిమా అనుకున్నంతగా ఆడలేదు కానీ మనోజ్, అదే మూవీలో నటించిన మంచు లక్ష్మికి ఆ బాండింగ్ అలా స్పెషల్ గా ఉండిపోయింది. తాజాగా వినిపిస్తున్న టాక్ ప్రకారమైతే అది తీర్చుకునే టైం వచ్చింది. దర్శకుడు గోపిచంద్ మలినేని దర్శకత్వంలో రూపొందబోయే యాక్షన్ ఎంటర్ టైనర్ ఈ వారంలోనే షూటింగ్ కు వెళ్లనున్న సంగతి తెలిసిందే. ఇందులో మంచు మనోజ్ కు సరిపడా ఒక పాత్రను ఇటీవలే నెరేట్ చేసినట్టు సమాచారం.భైరవం, మిరాయ్ లో విలన్ గా ఇటీవలే రీ ఎంట్రీ ఇచ్చిన మనోజ్ త్వరలో డేవిడ్ రెడ్డితో హీరోగా పునః ప్రవేశం చేస్తున్న సంగతి తెలిసిందే. నిజంగా బాలయ్య మూవీ కోసం అడిగితే సంతోషంగా ఒప్పుకుంటాడు కాబట్టి నిజమైనా ఆశ్చర్యం లేదు. ఆ రకంగా పధ్నాలుగు సంవత్సరాల బాకీ ఇప్పుడు పూర్తి చేసినట్టు అవుతుంది. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఇదే సంవత్సరం దసరా లేదా దీపావళికి విడుదల చేసే టార్గెట్ తో గోపీచంద్ షెడ్యూల్స్ ప్లాన్ చేస్తున్నారట.వీరసింహారెడ్డి కాంబో కావడంతో అంచనాలు అధికంగా ఉంటాయి. ముందు అనుకున్న పీరియాడిక్ బ్యాక్ డ్రాప్ పక్కన పెట్టి కొత్త సబ్జెక్టు ఎంచుకున్న సంగతి తెలిసిందే. హీరోయిన్ గా నయనతార దాదాపు ఫిక్స్. సింహ, శ్రీరామరాజ్యం, జై సింహ తర్వాత హ్యాట్రిక్ కలయికని రిపీట్ చేయబోతున్నట్టు సమాచారం. సంగీత దర్శకుడు తదితర వివరాలన్నీ లాంచ్ రోజే తెలియబోతున్నాయి. అఖండ తాండవం 2 ఆశించిన ఫలితం ఇవ్వకపోవడంతో ఫ్యాన్స్ దీని మీద భారీ నమ్మకం పెట్టుకున్నారు.

# అనుదీప్.. గ్రీన్ సిగ్నల్ ఇచ్చేదెవరు?



టాలీవుడ్‌లో ఒక వెరైటీ కామెడీ టైమింగ్‌తో సెన్సేషన్ క్రియేట్ చేసిన దర్శకుడు అనుదీప్ కేవీ. 'జాతిరత్నాలు' సినిమాతో బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించిన ఈయన, రాత్రికి రాత్రే స్టార్ డైరెక్టర్ అయిపోయారు. కానీ ఆ క్రేజ్ ఇప్పుడు కాపాడుకోవడంలో మాత్రం కాస్త వెనుకబడిపోతున్నారు. వరుసగా చేస్తున్న సినిమాలు ఆడియన్స్‌కు ఒకేలా అనిపిస్తుండటంతో, ఇప్పుడు అనుదీప్ తదుపరి అడుగుపై ఇండస్ట్రీలో రకరకాల చర్చలు మొదలయ్యాయి.రీసెంట్ గా వచ్చిన 'ఫంకీ' సినిమా బాక్సాఫీస్ దగ్గర గట్టి దెబ్బేసింది. 'జాతిరత్నాలు' తర్వాత వచ్చిన 'ప్రిన్స్' తోనే మేకింగ్ స్టైల్ మీద విమర్శలు వచ్చాయి. ఇప్పుడు 'ఫంకీ' కూడా అదే బాటలో పయనించి ఫ్లాప్ టాక్ మూటగట్టుకుంది. ఒకే రకమైన సిల్లీ జోకులు, పాతబడిన పంచ్‌లనే మళ్ళీ మళ్ళీ వాడటం వల్ల ప్రేక్షకులు పెద్దగా ఇంట్రెస్ట్ చూపడం లేదని అర్థమైపోయింది. ప్రతీసారి అదే మ్యాజిక్ వర్కవుట్ అవ్వదు అనే విషయం 'ఫంకీ' రిజల్ట్ తో స్పష్టమైంది.అనుదీప్ గతంలో 'ఫంకీ' కంటే ముందే తన లక్కీ హీరో నవీన్ పోలిశెట్టితో ఒక సినిమా ఉంటుందని హింట్ ఇచ్చారు. కానీ ఎందుకో ఆ క్రేజీ కాంబో పట్టాలెక్కలేదు. 'జాతిరత్నాలు' లాంటి బిగ్గెస్ట్ హిట్ ఇచ్చిన అనుదీప్‌ని నవీన్ ఇప్పుడు మళ్ళీ నమ్ముతారా అనేది ఒక పెద్ద ప్రశ్న. వీరిద్దరి మధ్య మంచి స్నేహం ఉన్నప్పటికీ, కెరీర్ పరంగా చూస్తే మాత్రం నవీన్ ఇప్పుడు చాలా ఆచి తూచి అడుగులు వేస్తున్నారు. ఫ్లాపుల్లో ఉన్న స్నేహితుడికి నవీన్ మరో ఛాన్స్ ఇస్తారా లేదా అనేది చూడాలి.సినిమా మేకింగ్ లో అనుదీప్ రైటింగ్ చాలా వీక్ అయిందని 'ఫంకీ' చూస్తే క్లియర్ గా తెలుస్తోంది. తన సినిమాల్లో హీరోలను తనలాగే చూపించడానికి ట్రై చేయడం విశ్వక్ సేన్ లాంటి మాస్ హీరో విషయంలో అస్సలు సెట్ కాలేదు. కేవలం ఇంటర్వ్యూల్లో నవ్వించినంత ఈజీగా స్క్రీన్ మీద మేజిక్ చేయలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి. అందుకే ఇప్పుడు ఏ స్టార్ హీరో ఈయనకు డేట్స్ ఇస్తారనేది మిస్టరీగా మారింది.కొంతమంది అగ్ర నిర్మాతలతో అనుదీప్‌కు ఇప్పటికే కమిట్మెంట్స్ ఉన్నాయి. కానీ ప్రాజెక్ట్ ఓకే అవ్వాలంటే హీరో గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలి. ప్రస్తుతానికి టాలీవుడ్‌లో ఉన్న యంగ్ హీరోలందరూ ఇంటెన్స్ కథల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇలాంటి టైంలో అవుట్ డేటెడ్ పంచ్ డైలాగులతో వచ్చే అనుదీప్ వైపు ఎవరు చూస్తారో వెయిట్ చేయాల్సిందే. తన కామెడీ స్టైల్ మార్చుకోకపోతే మాత్రం గడ్డు కాలం తప్పదు.

# ప్రభుత్వ భవనాల్లో సీఎం ఫొటో ఉండాల్సిందే

గజ్వేల్, : ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ జీవో ప్రకారం సీఎం ఫో టో ఉండాలన్న లక్ష్యంతో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో రేవంత్ రెడ్డి ఫోటో బిగించినట్లు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూశీకుంట అంక్షారెడ్డి తెలిపారు. గజ్వేల్ లోని ఆమె నివాసంలో విలేకరుల సమావేశంలో అంక్ష రెడ్డి మాట్లాడారు. క్యాంపు కా ర్యాలయం కేసిఆర్ సొంత ఆస్తి కాదని, ప్రభుత్వ నిధులతోనే ఆ భవనం నిర్మించినట్లు పేర్కొన్నారు. కేసీఆర్ క్యాంపు కా ర్యాలయాన్ని బిఆర్ఎస్ భవన్ గా, సొంత ఆస్తి లాగా, వ్యక్తిగత పనులకు వాడుకుంటున్నట్లు ఆరోపించారు. శాంతియుతంగా, గొడవలకు అవకాశం లేకుండా, గాందేయ మార్గంలో రేవంత్ రెడ్డి ఫోటో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయితే కెసిఆర్ చిత్రప టానికి ఎలాంటి నష్టం చేయకుండా, ఆయన ఫోటోకు ఎదురుగా సీఎం ఫోటో బిగించినట్లు పేర్కొన్నారు. కాగా ప్రజా పాలనలో భాగంగా 5వ వార్డులో కేసీఆర్ ఫోటో లేదని, సీఎం ఫ్లెక్సీని అధికారుల సమక్షంలోనే మున్సిపల్ చైర్మన్ తొలగించగా, దా నిని దృష్టిలో పెట్టుకొని తాము రేవంత్ రెడ్డి పెట్టినట్లు చెప్పారు. బిఆర్ఎస్ నేతలు ప్రోటోకాల్ అంశాన్ని తెరపైకి తెచ్చినందున తాము స్పందించాల్సి వచ్చిందన్నారు.ప్రజలకు అందుబాటులో ఉండని, సమస్యలు పరిష్కరించని, ప్రభుత్వ సొమ్ము వేతనంగా పొందు తున్న ఎమ్మెల్యే కేసీఆర్ ను తొలగించాలని కోరుతూ సిద్దిపేట నుండి గవర్నర్ కార్యాలయం వరకు పాదయాత్ర చేసి వినతి పత్రం అందజేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. క్యాంపు వద్ద తాము ఎలాంటి దాడులు, దౌర్జన్యం, ధ్వంసం చేయలేదని, అది తమ అభిమతం కూడా కాదని తెలిపారు. కొం దరు పనిగట్టుకొని దుష్ప్రచారం చేస్తుండగా, వాటిని ప్రజలు నమ్మే స్థితిలో లేరని స్పష్టం చేశారు. క్యాంపు ఆఫీసు నిర్మించి ఏడేండ్లు దాటుతున్నప్పటికీ కెసిఆర్ అడుగు పెట్టిన దాఖలాలు లేవన్నారు. ఆయన ఇప్పటికైనా తన ఆఫీసుకు వచ్చి సమస్యలు పరిష్కరించాలనే వెల్లినట్లు తెలిపారు.గతంలో సైతం ఎ ర్రవల్లి ఫామ్ హౌజ్ వద్దకు వెళ్లి వినతి పత్రం అందించే ప్రయత్నం చేయగా, కెసిఆర్ అం దుబాటులోకి రాలేదన్నారు. ఆయన గజ్వేల్ అభివృద్ధి కోసం క్యాంపు కార్యాలయానికి వస్తే సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని, నియోజకవర్గ ఎమ్మెల్యేగా, మాజీ సీఎంగా కెసిఆర్ కు తప్పకుండా గౌరవిస్తామని ఆంక్షా రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, సుఖేందర్ రెడ్డి, కనకయ్య గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షులు మొనగారి రాజు, కౌన్సిలర్లు, నేతలు నర్సింహారెడ్డి లక్ష్మీ శ్రీనివాస్, సంతోష రాములు గౌడ్, సారిక శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి అస్గర్ పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్, ట్రాఫిక్, క్రైమ్‌పై సమీక్ష



హైద్రాబాద్: సైబరాబాద్ సీపీ ఆఫీస్ ఆడిటోరియంలో సైబర్ క్రైమ్,ట్రాఫిక్ పరిస్థితులు, క్రైమ్స్ ఇత ర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ డిజిపి బి. శివధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ట్రాఫిక్ భద్రతపై అత్యంత కీలకమైన సూచనలు చేశారు. ముఖ్యంగా ద్విచక్ర వాహన దారు లు పాదచారుల మరణాల సంఖ్య పెరుగుతుండడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేస్తూ, అలైవ్ అరైవ్ కార్యక్రమంలో భాగం గా ఈ నెల 13 నుంచి 18 వరకు రోడ్డు ప్ర మాదాలు,ట్రాఫిక్ నిబంధనలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారు లను ఆదేశించారు.'పెడ్స్ట్రియన్ కింగ్ ఆన్ ది రోడ్' (పాదచారులే రోడ్డుపై రాజులు) అనే నినాదం ఉన్నప్పటికీ, వారి ప్రాణాలు ప్రమాదాల్లో పోవడం దురదృష్టకరమని, దీనిని అరికట్టడానికి రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.కుటుంబ పోషణలో కీలక పాత్ర పోషించే 4245 ఏళ్ల మధ్య వయస్సు గల వ్యక్తులు ఎక్కువగా రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని, తద్వారా ఆయా కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా వీధిన పడు తున్నాయని డీజీపీ గుర్తుచేశారు. ఈ క్రమం లో ప్రతి డ్రైవర్ చుట్టుపక్కల పరిసరాలను గమనిస్తూ వాహనం నడిపే 'డిఫెన్సివ్ డ్రైవిం గ్' (రక్షణాత్మక డ్రైవింగ్) పద్ధతిని అలవర్చుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత అనేది కేవలం నిబంధనల అమలు మాత్రమే కాద ని, అది ఒక బాధ్యతగా ప్రతి పౌరుడికి తెలిసేలా ఈ అవగాహన కార్యక్రమాలు రూ పొందించాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కుత్బు ల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్,శేరిలింగంపల్లి డీసీపీ సి. హెచ్. శ్రీనివాస్, ఐపీఎస్, కూకట్పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్, ట్రాఫిక్ డీసీపీ -2 ఎస్. శేషాద్రిని రెడ్డి, ఐపీఎస్., డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వై. వి. ఎస్. సుధీంద్ర, సైబర్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్, సైబరాబాద్ సీఏఆర్ హెడ్క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ట్రాఫిక్ డీసీపీ -1 రంజన్ రతన్ కుమార్ వివిధ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# వాహనాలకు ట్యాగింగ్!

హైదరాబాద్, : వ్యవసాయ సీజన్‌లో రైతులు ప్రతి ఏటా ఎరువుల కోసం రోడ్డెక్కెడం జరుగుతోంది. ప్రధానంగా యూరియా, ఇతర ఎరువుల కోసం రబీ, ఖరీఫ్ సీజన్‌లో కిలోమీటర్ల మేర క్యూలైన్లు ఉండటం, చెప్పులు, ఇతర వస్తువులను లైన్లో పెట్టి రైతులు పడుతున్న అవస్థలు అన్నీఇన్నీ కావు. ఒక వైపు కేంద్రం రాష్ట్రాలకు సరిపడా యూరియా ఇస్తున్నామని చెబుతుంటే.. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం డిమాండ్‌కు సరిపడా యూరియా రావడం లేదని చెబుతుంటాయి.అయితే ఎరువుల సరఫరా జరిగేటప్పుడు పక్కదారి పట్టడం వల్లే కొరత ఏర్పడుతుందని కేంద్రం ప్రభుత్వం గుర్తించినట్లుగా తెలుస్తోంది. అందుకు రాష్ట్రాలకు ఎరువులు సకాలంలో చేరుకొనేలా రవాణా, సరఫరా వ్యవస్థలను బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం సమగ్ర చర్యలను చేపట్టింది. ప్రతి పంట కాలానికి ముందు రాష్ట్ర ప్రభుత్వాలతో వ్యవసాయం, రైతు సంక్షేమ విభాగం సంప్రదింపులు జరపనుంది. రాష్ట్రాలకు నెలవారీగా ఎరువుల అవసరాలను కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖలు అంచనాలు వేసి.. వాటి ఆధారంగా ఎరువుల విభాగం నెలవారీ ఎరువుల సరఫరా చేయనుంది. అందుకు ఎరువులు సరఫరా చేసే వాహనాలకు ట్యాగింగ్ విధానాన్ని అమలు చేయాలని కేంద్రం నిర్ణయానికి వచ్చింది. రాయితీ ఎరువుల రవాణాను సమీకృత ఎరువుల నిర్వహ ణ వ్యవస్థ (ఐఎఫ్ఎంఎస్) ద్వారా ఆన్‌లైన్‌లో పర్యవేక్షిస్తారు. సకాలంలో ఇండెంట్ పంపించేలా తయారీదారులు, దిగుమతిదారులతో సమన్వయం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం సూచించింది.అంతే కాకుండా సరిపడినన్ని రైలు వ్యాగన్లను అందుబాటులో ఉంచ డం, ఎరువుల రవాణాకు ప్రాధాన్యమివ్వడంపై రైల్వే మంత్రిత్వ శాఖతోనూ సమన్వయ సమావేశాలను నిర్వహిస్తున్నారు. డిమాండ్, - సప్లయి మధ్య అంతరాన్ని పూడ్చడానికి, తగినన్ని ఎరువులను అందుబాటులో ఉండేలా భరోసా ఇవ్వాలని, అందుకు ముందస్తు దిగుమతులు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుత రబీ 2025 సీజన్‌లో యూరి యా, డీఏపీ, ఎంవోపీ, ఎన్పీకే లాంటి ఎరువులు అన్ని రాష్ట్రాల్లోనూ అందుబాటులో ఉ న్నాయి.వచ్చే ఖరీఫ్ సీజన్‌కు ఎరువుల కొరత లేకుండా ముందస్తుగా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని కేంద్రం సూచిస్తుంది. యూరియా సబ్సిడీ పథకం కింద, 45 కేజీల బస్తాకు రూ.242 చొప్పున గరిష్ఠ చిల్లర ధరకు రైతులకు చట్టబద్ధంగా లభిస్తుంది. రవాణా ఖర్చు, మార్కెట్ ధర మధ్య ఉన్న వ్యత్యాసాన్ని సబ్సిడీ రూపంలో తయారీదారులు, దిగుమతిదారులకు అందిస్తారు. వీటితో పాటుగా ఫాస్ఫేట్, పొటాష్ (పీ అండ్ కే) ఎరువులకు పోషకాధారిత రాయితీ (ఎన్బీఎస్) పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది.ఎన్బీసీ విధానం పరిధిలో రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచేందుకు వాటిలోని పోషక విలువల ఆధారంగా సీజన్‌లో పీవోఎస్ వద్ద జరిగే అమ్మకాలపై తయారీదారు/దిగుమతిదారుకు సబ్సిడీ లభిస్తుంది. ధరల్లో హెచ్చుత గ్గులు ఏమైనా ఉంటే వాటిని పీ అండ్ కే ఎరువులకు వార్షిక లేదా ద్వైవార్షిక ప్రాతిపదికన ఎన్బీఎస్ ధరలను నిర్ణయించేటప్పుడు పరిగణనలోకి తీసుకుంటుంది. తద్వారా రైతులుకు అందుబాటు ధరలకే పీ అండ్ కే ఎరువులు సరఫరా అయ్యేలా చూడనుంది. ఎరువుల సరఫరా, పంపిణీలో అక్రమాలకు పాల్పడే వారిపై ఈసీ చట్టంలోని నిబంధనల ప్రకారం చర్యలు తీసుకొనే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంది. నిత్యావసర వస్తువుల చట్టం 1955, ఎరువుల నియంత్రణ ఉత్తర్వు 1985 ప్రకారం ఎరువుల సరఫరాలో అక్రమాలకు పాల్పడేవారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సూచనలు చేసింది.

# ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తాం



వరంగల్, హనుమకొండ 58వ డివిజన్ పరిధి ఎన్జీవోస్ కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలకు ముందు పాదయాత్రగా నియోజకవర్గంలో తిరిగినప్పుడు నా దృష్టికి వచ్చిన సమస్యలను, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు. డివిజన్ల వారిగా పర్యటన చేపట్టి నేరుగా ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని, పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. అన్ని శాఖల అధికారులు నేరుగా ప్రజల మధ్యనే ఉంటూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని, ప్రజల సహకారంతో ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఇమ్మడి లోహిత రాజ్, మాజీ కార్పొరేటర్ ఏనుకొంటి నాగరాజు, డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి సుధాకర్, సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎం.డి నేహాల్, కరాబ్ రాజేశ్వరరావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మండల సమ్మయ్య, తాళ్లపల్లి మేరీ, తాళ్లపల్లి రవీందర్ (జెకె), తాళ్ల పెల్లి విజయ్, కాంగ్రెస్ శ్రేణులు తాళ్లపల్లి ప్రసన్నకుమార్, రిషి, స్వాతి, కాలనీవాసులు లక్ష్మీనారాయణ, రవిచంద్ర, వెంకటేశ్వర్లు, ప్రజలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భారత ఫార్మా రంగాన్ని ఉలిక్కిపడేలా చేసిన ట్రంప్!

న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయం భారత ఫార్మా రంగాన్ని ఉలిక్కిపడేలా చేసింది. అమెరికా ప్రభుత్వంతో ధరల ఒప్పందం చేసుకోని లేదా తమ తయారీ కేంద్రాన్ని అమెరికాకు మార్చని పేటెంట్ మందులు, ముడి పదార్థాలపై 100% వరకు టారిఫ్ (దిగుమతి సుంకం) విధిస్తున్నట్లు ట్రంప్ యంత్రాంగం ప్రకటించింది. 'ప్రపంచ ఫార్మసీ'గా పిలవబడే భారత్ ఈ నిర్ణయంతో నేరుగా ప్రభావితం కానుంది.అమెరికాలో తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేసే కంపెనీలు ప్రారంభంలో 20% టారిఫ్ చెల్లించాల్సి ఉంటుంది (ఇది 2030 నాటికి 100% కి పెరుగుతుంది). అయితే అమెరికాలో ఫ్యాక్టరీని పెట్టని లేదా వారి ధరల నిబంధనలకు అంగీకరించని కంపెనీలు నేరుగా 100% పన్ను చెల్లించాల్సి ఉంటుంది. భారత్ ఇప్పటివరకు అమెరికాతో 'రీషోరింగ్ అగ్రిమెంట్' (ఉత్పత్తిని మార్చే ఒప్పందం) గానీ లేదా 'మోస్ట్ ఫేవరెడ్ నేషన్' ధరల ఒప్పందం గానీ చేసుకోలేదు. అందుకే భారతీయ కంపెనీలు ఇప్పుడు అమెరికా నిఘా నీడలో ఉన్నాయి.పస్తుతానికి భారతీయ ఫార్మా ఎగుమతిదారులకు ఒక పెద్ద ఊరట లభించింది. జెనరిక్ మందులు, బయోసిమిలర్ ఉత్పత్తులను ఈ టారిఫ్ పరిధి నుండి మినహాయించారు. ఏప్రిల్ 2న వైట్ హౌస్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. ప్రస్తుతం జెనరిక్ మందులపై ఎటువంటి అదనపు సుంకం విధించబడదు. భారత మొత్తం ఫార్మా ఎగుమతుల్లో 34% వాటా ఒక్క అమెరికాదే. ఆర్థిక సంవత్సరం 2025లో భారత్ అమెరికాకు 10.5 బిలియన్ డాలర్ల విలువైన మందులను ఎగుమతి చేసింది. ఇందులో అత్యధికంగా తక్కువ ధర కలిగిన జెనరిక్ మందులే ఉన్నాయి.ప్రస్తుతానికి జెనరిక్ మందులకు మినహాయింపు లభించినప్పటికీ ప్రమాదం ఇంకా పూర్తిగా తొలగిపోలేదు. రాబోయే ఒక్క ఏడాది పాటు జెనరిక్ మందుల దిగుమతుల స్థాయిని నిశితంగా పరిశీలిస్తామని అమెరికా వాణిజ్య కార్యదర్శి సంకేతాలు ఇచ్చారు. మందుల కోసం ఇతర దేశాలపై తన ఆధారపడటాన్ని తగ్గించుకోవడమే అమెరికా ప్రధాన లక్ష్యం. ఒకవేళ ఏడాది తర్వాత దిగుమతులు ఎక్కువగా ఉన్నాయని వారు భావిస్తే జెనరిక్ మందులపై కూడా వేటు పడే అవకాశం ఉంది.అమెరికాలో పెద్ద ఎత్తున వ్యాపారం చేసే భారతీయ ఫార్మా కంపెనీలు ఇప్పుడు తమ వ్యూహాలను మార్చుకోవాల్సి ఉంటుంది. తమ సరఫరా వ్యవస్థను పటిష్టం చేసుకోవడంతో పాటు, అమెరికా రెగ్యులేటరీ తనిఖీలకు కూడా సిద్ధంగా ఉండాలి.

# ఎస్డీపీఓ ఇంట్లో సోదా ల్లో విస్తుపోయే నిజాలు!

కిషన్‌గంజ్ :బీహార్‌లోని కిషన్‌గంజ్ ఎస్డీపీఓ గౌతమ్ కుమార్ నివాసాలపై జరిగిన ఆర్థిక నేరాల విభాగం దాడులు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా ఈ కేసులో పనిమనిషి 'పారో' జీవనశైలి మరియు ఆమె ఆస్తుల వివరాలు చూసి దర్యాప్తు అధికారులే నోరెళ్లబెట్టారు. ఒక సాధారణ పనిమనిషికి కోటి రూపాయల బంగళా, విలాసవంతమైన కార్లు ఉండటం ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. 32 ఏళ్ల సర్వీసులో ఉన్న గౌతమ్ కుమార్, తన అధికార దుర్వినియోగంతో దాదాపు 80 కోట్ల రూపాయల బినామీ ఆస్తులను కూడబెట్టినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. మార్చి 31న జరిగిన దాడుల్లో అధికారులు షాకింగ్ పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. పూర్ణియాలో 4 అంతస్తుల మేడ, సిలిగురిలో టీ ఎస్టేట్లు, నోయిడా ,గుర్గావ్‌లో ఖరీదైన ఫ్లాట్లు. 36 భూములకు సంబంధించిన డాక్యుమెంట్లు, భారీగా బంగారం, వెండి ఆభరణాలు ,విలాసవంతమైన కార్లు. ఎస్డీపీఓ గౌతమ్ కుమార్ ఇంట్లో పనిచేసే పారో అనే మహిళకు పశ్చిమ బెంగాల్‌లోని ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాలో సుమారు ఒక కోటి రూపాయల విలువైన బంగళా ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. కేవలం ఇల్లు మాత్రమే కాదు, ఆమె రోజువారీ జీవనశైలి కూడా చాలా విలాసవంతంగా ఉండేది. ఆమె రోజుకు 35 లక్షల రూపాయల విలువైన 'థార్' కారులో పనికి వచ్చేదని, కొన్నిసార్లు ఎస్డీపీఓ ప్రభుత్వ వాహనంలోనే ఆమెను తీసుకువచ్చేవారని సమాచారం. గౌతమ్ కుమార్ ఆమెకు ఒక 'బుల్లెట్' బైక్‌ను కూడా గిఫ్ట్‌గా ఇచ్చినట్లు అధికారులు గుర్తించారు.పారో ఇన్‌స్టాగ్రామ్‌లో లక్షన్నర నగదుతో రీల్స్ చేస్తూ, బుల్లెట్ బైక్‌పై చక్కర్లు కొడుతూ కనిపించేది. ఎస్డీపీఓ, ఆయన స్నేహితులతో కలిసి ఉన్న ఫోటోలు కూడా వైరల్ అయ్యాయి. అయితే సోదాల వార్త తెలియగానే ఆమె తన అకౌంట్‌ను లాక్ చేసి, కుటుంబంతో సహా పరారైనట్లు తెలుస్తోంది.మార్చి 31న గౌతమ్ కుమార్ నివాసాల్లో జరిగిన సోదాల్లో 36 భూములకు సంబంధించిన పత్రాలు, బంగారు, వెండి ఆభరణాలు, ఖరీదైన వాచీలు ,విలాసవంతమైన కార్ల కాగితాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పూర్ణియాలో నాలుగు అంతస్తుల మేడ, సిలిగురిలో తేయాకు తోటలు, నోయిడా మరియు గుర్గావ్‌లో ఫ్లాట్లు ఉన్నట్లు గుర్తించారు. ప్రస్తుతానికి గౌతమ్ కుమార్‌ను పదవి నుండి తొలగించి, హెడ్‌క్వార్టర్స్‌కు రిపోర్ట్ చేయమని ఆదేశించారు.

# ప్రతీ 35 కిలోమీటర్లకు ఒక ట్రామా సెంటర్



రాష్ట్రంలో నిత్యం ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అయితే ప్రమాదాల్లో గాయపడిన వారికి ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా చికిత్స అందిస్తేనే వారి ప్రాణాలను కాపాడవచ్చు. కొన్నిసార్లు ప్రమాదం జరిగిన ప్రాంతం నుంచి ఆస్పత్రికి ఆలస్యంగా తీసుకుపోవడం వల్ల ఎన్నో ప్రాణాలను కాపాడలేకపోయామని డాక్టర్లు చెబుతున్నారు. అందుకే రోడ్డు ప్రమాద బాధితులకు మొదటి గంటలోనే చికిత్స అందిస్తే.. వారు బతికే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెబుతారు. దాన్నే గోల్డెన్ అవర్ ట్రీట్‌మెంట్ అంటారు. ఈ నేపథ్యంలోనే రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి గోల్డెన్ అవర్‌లో చికిత్స అందించడమే లక్ష్యంగా స్టేట్ ట్రామా కేర్ పాలసీని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూపొందించింది. ఈ స్టేట్ ట్రామా కేర్ పాలసీలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ రహదారులపై ట్రామా కేర్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు ఇప్పటికే సర్కార్ ప్రకటించింది. కేవలం ట్రామా కేర్ సెంటర్లు మాత్రమే కాకుండా.. బాధితుల ఆరోగ్య పరిస్థితిని బట్టి వారికి మెరుగైన చికిత్సను అతి తక్కువ సమయంలో అందించేందుకు యాక్సిడెంట్ స్పాట్ నుంచి టెర్షియరీ కేర్ హాస్పిటల్ వరకు 4 అంచెల వ్యవస్థను పటిష్టం చేయనుంది. ఈ నెట్‌వర్క్ ద్వారా బాధితులకు మెరుగైన వైద్యం.. సరైన సమయంలో చికిత్స అందుతుందని ప్రభుత్వం పేర్కొంటోంది. ఈ స్టేట్ ట్రామా కేర్ పాలసీని త్వరలో అధికారికంగా ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన ప్రాంతం నుంచి పేషెంట్ల కండిషన్ ను బట్టి వారికి చికిత్స అందించేలా ఈ ఫోర్ లెవల్ ట్రామా కేర్ నెట్‌వర్క్ ను తయారు చేశారు. మొత్తం 4 అంచెల్లో సేవలను విభజించి చికిత్సను అందించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. నాలుగో లెవెల్ లో భాగంగా ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలానికి చేరుకునే 108 అంబులెన్స్.. మొదటి రెస్పాండర్ గా పనిచేస్తుంది. ఆ అంబులెన్స్ లోనే ప్రాథమిక చికిత్స అందిస్తూ దగ్గర్లో ఉన్న ఆస్పత్రికి తరలిస్తారు. దీని కోసం ప్రతీ ట్రామా కేర్ సెంటర్ కు ఒక అంబులెన్స్ ను ఏర్పాటు చేయనున్నారు. ఆ తర్వాత మూడో లెవెల్ లో జిల్లా ఆస్పత్రుల్లో ఏర్పాటు చేయనున్న ట్రామా కేర్ సెంటర్లకు తరలించి బాధితులకు చికిత్స అందిస్తారు. ఆ తర్వాత రెండో లెవెల్ లో జిల్లాల్లోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రుల్లో ట్రామా చికిత్స, పెద్ద ఆపరేషన్లు చేస్తారు. ఇక చివరిదైన మొదటి లెవెల్ లో అత్యంత విషమంగా ఉన్న కేసులను హైదరాబాద్ లోని గాంధీ, ఉస్మానియా, నిమ్స్, త్వరలో ప్రారంభం కానున్న టిమ్స్ ఆస్పత్రులతో పాటు వరంగల్ ఎంజీఎం, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లకు తరలించి అడ్వాన్స్‌డ్ ట్రీట్‌మెంట్ అందిస్తారు. ప్రస్తుతం రాష్ట్రంలోని హైవేలపై ఎక్కడ ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయో తెలుసుకునేందుకు 108, ఆరోగ్యశ్రీ సంస్థలు కలిసి సమగ్ర సర్వేను చేపట్టాయి. ఈ సర్వేలో మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 911 బ్లాక్ స్పాట్స్ ఉన్నట్లు గుర్తించారు. వీళ్లు గుర్తించిన బ్లాక్ స్పాట్స్ ఆధారంగా కొత్తగా ఏర్పాటు చేయనున్న 74 ట్రామా కేర్ సెంటర్ల లొకేషన్లను ఖరారు చేశారు. ప్రమాదం జరిగిన ప్రదేశం నుంచి 35 కిలోమీటర్లలోపే చికిత్స అందించేలా నెట్‌వర్క్‌ను రూపొందించారు. ఈ భారీ ట్రామా కేర్ పాలసీ ప్రాజెక్టుకు వరల్డ్ బ్యాంక్ ఆర్థిక సాయం అందించనుంది. మొత్తం 74 ట్రామా కేర్ సెంటర్లలో అత్యాధునిక మెడికల్ పరికరాలు, వెంటిలేటర్లు, ఎమర్జెన్సీ థియేటర్లు అందుబాటులోకి రానున్నాయి. ఒక్కో ట్రామా కేర్ సెంటర్ ను రూ. 5.3 కోట్లతో ఏర్పాటు చేయనున్నారు. రోడ్లపై ఎక్కడ ప్రమాదం జరిగినా నిమిషాల్లోనే అక్కడికి అంబులెన్స్ చేరుకోవడం.. పేషెంట్ పరిస్థితిని బట్టి ఏ హాస్పిటల్ కు తరలించాలి అనేది మొత్తం ఒక చైన్ సిస్టమ్ లా పనిచేయనుంది. ఈ విధానం అమలైతే రోడ్డు ప్రమాదాల్లో సరైన సమయంలో చికిత్స అందకుండా చనిపోతున్న వారి ప్రాణాలను కాపాడవచ్చని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# తెలంగాణలోని గవర్నమెంట్ స్కూళ్లలో యూకేజీ..



హైద్రాబాద్:తెలంగాణలోని ప్రభుత్వ స్కూళ్లను కూడా.. ప్రైవేటు పాఠశాలలకు ఏ మాత్రం తీసిపోని విధంగా తీర్చిదిద్దాలని.. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగానే.. ప్రైవేటు స్కూళ్లలో ఉండే అన్ని రకాల వసతులను కూడా ప్రభుత్వ స్కూళ్లలో అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే గత విద్యా సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వెయ్యి స్కూళ్లలో ప్రీ ప్రైమరీ టీచింగ్ పేరుతో యూకేజీ తరగతులను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇది సక్సెస్ కావడంతో.. రాష్ట్రం మొత్తం అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దీంతో నర్సరీ, ఎల్‌కేజీ తరగతులను కూడా తీసుకురావాలని చాలా మంది కోరుతున్నారు. తెలంగాణలో వచ్చే 2026-27 విద్యా సంవత్సరం నుంచి మరో 3 వేల ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్యను ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే ఈ 2025-26 విద్యా సంవత్సరంలో 1000 ప్రభుత్వ పాఠశాలల్లో యూకేజీ తరగతులను ప్రారంభించింది. ఈ నేపథ్యంలోనే ఇటీవల బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా.. మరో 2 వేల నుంచి 2,500 ప్రభుత్వ స్కూళ్లలో కొత్తగా పూర్వ ప్రాథమిక తరగతులను (ప్రీ ప్రైమరీ) ప్రవేశపెట్టనున్నట్లు సర్కార్ ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ పాఠశాల విద్యాశాఖ మాత్రం.. రాష్ట్రంలోని 2,700 నుంచి 3 వేల వరకు ప్రైమరీ స్కూళ్లలో యూకేజీ క్లాసులను అందుబాటులోకి తీసుకురావాలని ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే ఏ ఏ పాఠశాల్లో ప్రీ ప్రైమరీ క్లాసులు అవసరం అనేది అధ్యయనం చేసి.. తమకు లిస్ట్ పంపించాలని రాష్ట్రంలోని అందరు డీఈఓలకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో మొత్తం 6 వేల మందికి తాత్కాలిక ఉద్యోగాలు లభించనున్నాయి. తెలంగాణలో ఉన్న మొత్తం 12,700 గ్రామ పంచాయతీల్లో ఒక్కో పంచాయతీ పరిధిలో ఒక స్కూల్‌లో ప్రీ ప్రైమరీ క్లాసులను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటివరకు రాష్ట్రంలోని 1362 స్కూళ్లలో ఈ యూకేజీ తరగతులు చెబుతున్నారు. అందులో ఆయా, ఇన్‌స్ట్రక్టర్లను కూడా నియమించారు. ఆయాలకు నెలకు రూ. 6 వేలు.. ఇన్‌స్ట్రక్టర్లకు నెలకు రూ. 8 వేల చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నారు. సమగ్ర శిక్షా ప్రాజెక్ట్ కింద ఈ నిధులను అధికారులు కేటాయిస్తున్నారు. ఇక ప్రైవేట్ స్కూళ్లలో ఉన్నట్లు నర్సరీతోపాటు ఎల్‌కేజీని కూడా ప్రభుత్వ స్కూళ్లలో అందుబాటులోకి తీసుకురావాలని పేరెంట్స్ నుంచి డిమాండ్ వస్తోంది. మరోవైపు.. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) ప్రాంతంలో కూడా ఈ ప్రీ ప్రైమరీ తరగతులను ప్రవేశపెట్టనున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) లోపల 28 చోట్ల ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు సమగ్ర విద్యను అందించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించి ఇప్పటికే జీఓ జారీ చేసిన సంగతి తెలిసిందే.

## త్వరలో లెవెల్-4 ట్రామా కేర్ సెంటర్లు!

హైద్రాబాద్: రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు తెలంగాణ సర్కార్ సరికొత్త వ్యూహాన్ని అమలు చేస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు అత్యవసర చికిత్స (గోల్డెన్ అవర్) అందించడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా లెవెల్-4 ట్రామా కేర్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురానుంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగే 911 ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) ప్రభుత్వం గుర్తించింది. ఈ ప్రాంతాల్లో ప్రమాదాలు జరిగిన వెంటనే బాధితులను కాపాడేందుకు ప్రతి 35 కిలోమీటర్లకు ఒక ట్రామా కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీని ద్వారా ప్రమాద స్థలం నుంచి ఆసుపత్రి వరకు పటిష్టమైన నెట్‌వర్క్ ఏర్పడుతుంది. రోడ్డు ప్రమాదం జరిగిన తక్కువ సమయంలోనే బాధితులను పెద్ద ఆసుపత్రులకు తరలించేలా ప్రత్యేక కారిడార్లను, వైద్య సదుపాయాలను ప్రభుత్వం అనుసంధానిస్తోంది. నిపుణులైన వైద్యులు, అత్యాధునిక పరికరాలతో ఈ ట్రామా కేర్ సెంటర్లు పనిచేస్తాయి. తద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి సకాలంలో చికిత్స అందించి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందని ఆరోగ్య శాఖ పేర్కొంది.

# పానిక్ బయింగ్.. ప్రజలకు కేంద్రం విజ్ఞప్తి!

న్యూఢిల్లీ:మధ్యప్రాచ్యంలో జరుగుతున్న యుద్ధం కారణంగా భారతదేశంలో పెట్రోల్, ఎల్‌పిజి సరఫరాకు సంబంధించి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ లేదా ఎల్‌పిజిని 'పానిక్ బయింగ్' (అంటే కంగారులో అవసరానికి మించి కొనుగోలు చేయడం) చేయవద్దని ప్రభుత్వం మరోసారి ప్రజలకు విజ్ఞప్తి చేసింది. అమెరికా-ఇరాన్ యుద్ధం మధ్య హోర్ముజ్ జలసంధి మూసివేయబడినప్పటికీ దేశంలో ఇంధన సరఫరా తగినంతగానే ఉందని ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. పెట్రోలియం ఉత్పత్తుల నుండి వంట గ్యాస్ వరకు అన్నీ ఎటువంటి ఆటంకం లేకుండా అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం ప్రజలకు భరోసా ఇచ్చింది. పిటిఐ నివేదిక ప్రకారం.. శనివారం ప్రభుత్వం ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ పెట్రోల్, డీజిల్, ఎల్‌పిజిలను పానిక్ బయింగ్ చేయడం మానుకోవాలని కోరింది. పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పెట్రోలియం ఉత్పత్తులు, వంట గ్యాస్ లభ్యతను నిర్ధారించడానికి ప్రభుత్వం క్రియాశీలక చర్యలు తీసుకుంటోందని పేర్కొంది. పానిక్ బయింగ్‌ను నివారించమని కోరడమే కాకుండా అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలని, ఇంధనాన్ని ఆదా చేయాలని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ ప్రకటనలో ప్రభుత్వం గృహాలు, ఆసుపత్రులు, ఇతర అత్యవసర సేవలకు ఎల్‌పిజి, పైప్డ్ నేచురల్ గ్యాస్ (పిఎన్‌జి) సరఫరాకు ప్రాధాన్యతనిస్తోందని పేర్కొంది. దీనితో పాటు డిమాండ్‌ను నిర్వహించడానికి రిఫైనరీ ఉత్పత్తిని పెంచే చర్యలు అమలు చేయబడ్డాయి. ఇందులో ఎల్‌పిజి రీఫిల్లింగ్ సమయాన్ని (మధ్య వ్యవధిని) పెంచడం కూడా ఒకటి. చమురు, గ్యాస్ నిల్వ చేయడం, బ్లాక్ మార్కెటింగ్ చేయడంపై ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని నివేదికలో పేర్కొన్నారు. దీని కింద ఇప్పటివరకు 3,700 కంటే ఎక్కువ దాడులు జరిగాయి. ఎల్‌పిజి పంపిణీదారులకు సుమారు 1,000 కారణం నోటీసులు జారీ చేయబడ్డాయి. అంతేకాకుండా ఇప్పటివరకు 27 మంది డీలర్లను సస్పెండ్ చేశారు. భౌగోళిక రాజకీయ పరిస్థితుల కారణంగా సరఫరాపై ఒత్తిడి ఉన్నప్పటికీ ఎక్కడా ఎల్‌పిజి కొరత లేదని మంత్రిత్వ శాఖ గణాంకాలను విడుదల చేసింది. గత శుక్రవారం సుమారు 51 లక్షల ఎల్‌పిజి సిలిండర్లను పంపిణీ చేశారు. వీటిలో ఆన్‌లైన్ బుకింగ్‌లు మొత్తం డిమాండ్‌లో 95% ఉన్నాయి.

## అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి

మంచిర్యాల : దేశ ప్రగతితో పాటు అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తోందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ పార్టీ కార్యకర్తల కృషి వల్లనే కేంద్రంలో బీజేపీ అధికారంలోకి ఉండి ప్రజల సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. దేశ అభివృద్ధే లక్ష్యంగా చిట్టచివరి వ్యక్తికి సంక్షేమ పథకాలు అందించేందుకు బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేశం కోసం పనిచేసే పార్టీ బీజేపీ మాత్రమేనని, ఇతర పార్టీలు కుటుంబం, స్వలాభం కోసం పనిచేస్తున్నాయన్నారు. సోమవారం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతీ పోలింగ్ బూతలో పార్టీ జెండా ఎగరాలన్నారు. ఇటీవల మంచిర్యాలకు వచ్చిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ బీజేపీపై విమర్శలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ముస్లింల ఓట్ల కోసం మత రాజకీయాలు చేస్తుంది తప్ప ముస్లింల కోసం 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఏం చేసిందని ప్రశ్నించారు. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ చట్టం తీసుకువచ్చిన ఘనత బీజేపీదేనని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు గాజుల ముకేష్‌గౌడ్, తుల ఆంజనేయులు, ఆకుల అశోక్ వర్ధన, వెంకటేశ్వర్‌గౌడ్, మురళీ, కమలాకర్‌రావు, శ్రీనివాస్, దేవేందర్, వెంకటేష్, అశోక్, తరుణ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# గచ్చీబౌలి స్టేడియంలో హెలిప్యాడ్..



హైద్రాబాద్: హైదరాబాద్‌ను దేశపు క్రీడా రాజధానిగా మార్చే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో భారీ అడుగు వేశారు. గచ్చీబౌలి స్టేడియాన్ని ప్రపంచస్థాయి ప్రమాణాలతో 'తెలంగాణ స్పోర్ట్స్ హబ్'గా తీర్చిదిద్దేందుకు సంబంధించి నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశం ఇప్పుడు క్రీడా వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా సంజీవ్ గోయెంకా, ఉపాసన కొణిదెల, కావ్య మారన్ వంటి ప్రముఖులు ఈ బోర్డులో సభ్యులుగా ఉండటం ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ స్పోర్ట్స్ హబ్ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో గచ్చీబౌలి స్టేడియం రూపురేఖలను మార్చేలా పలు సూచనలు చేశారు. స్పోర్ట్స్ హబ్ చైర్మన్‌గా సంజీవ్ గోయెంకా, కో-చైర్మన్‌గా ఉపాసన కొణిదెల, సభ్యురాలిగా కావ్య మారన్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. వీరికి స్టేడియం అభివృద్ధిపై సీఎం పూర్తి స్వేచ్ఛనిచ్చారు. జూన్ 2న తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ఈ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. చైనాలోని క్రీడా సౌకర్యాలను మించేలా ఇక్కడ ఏర్పాట్లు ఉండాలని, భవిష్యత్తులో ఒలింపిక్స్ నిర్వహించే స్థాయికి హైదరాబాద్ ఎదగాలని సీఎం ఆకాంక్షించారు. క్రీడాకారులు విమానాశ్రయం నుండి నేరుగా స్టేడియానికి చేరుకునేలా ప్రత్యేక హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గచ్చీబౌలిలోని లక్షలాది మంది ఐటీ ఉద్యోగులను ఆకర్షించేలా స్టేడియంలో భారీ డిజిటల్ స్క్రీన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. స్టేడియం నిర్వహణకు భవిష్యత్తులో ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు కలగకుండా, ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలతో కూడిన ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను సీఎం కోరారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టు కోసం ఒక ప్రత్యేక ఆర్కిటెక్ట్‌ను నియమించినట్లు వెల్లడించారు.

# కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ డైవర్షన్..




హైదరాబాద్: కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపించే దిశగా పార్క్ చుట్టూ ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణాలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ఇవాళ ట్రాఫిక్ డైవర్షన్స్ చేశారు పోలీసులు. వాహనాల మళ్లింపు ప్రభావం ట్రాఫిక్‌పై ఏ విధంగా ఉంటుందనేది అంచనా వేసేందుకు నేడు ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్, ఉన్నతాధికారులు నగరవాసులకు కీలక సూచనలు చేశారు. ఈ మార్పులు నగర ట్రాఫిక్‌ను సులభతరం చేసేందుకు అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సీపీ సజ్జనార్ మాట్లాడుతూ..'ఓల్డ్ సిటీ, న్యూసిటీని కలిపే ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ సాఫీగా సాగటమే ప్రధాన లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టాం. మొదట్లో రెండు ఏళ్ల లోపే ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు పూర్తి చేస్తామని చెప్పాం. కానీ ట్రాఫిక్ సమస్యని దృష్టిలో పెట్టుకొని సంవత్సరానికే పూర్తి చేసేలా పనులు జరుగుతున్నాయి' అని చెప్పారు. అలాగే నేడు ట్రయల్ రన్‌లో భాగంగా కేబీఆర్ పార్క్ చుట్టూ ఉన్న ప్రధాన జంక్షన్లు.. బసవతారకం, అగ్రసేన్, సీవీఆర్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వద్ద ట్రాఫిక్‌ను తగ్గించే విధంగా ఫ్రీ లెఫ్ట్‌లు ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్ జాయింట్ సీపీ(ట్రాఫిక్) జోయల్ డేవిస్ తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం కలిగించే అంశాలను గుర్తించి, వాటిని తొలగించే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈరోజు ఫలితం ఆధారంగా మరో వారం ఈ వన్ వే పెట్టాలా, వద్దా? అనేదీ నిర్ణయిస్తామని వెల్లడించారు. నగర ప్రజలు, వాహనదారులు సహకరించాలని జోయల్ డేవిస్ కోరారు. అయితే, నేడు ట్రాఫిక్ డైవర్షన్‌తో నగరవాసులు కొంత గందరగోళానికి గురయ్యారు. ముఖ్యంగా బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో రోడ్ నంబర్ల విషయంలో స్పష్టత లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆదివారం రోజే ట్రాఫిక్ ఇంతగా ఉంటే పని దినాల్లో పరిస్థితి మరింత క్లిష్టంగా మారే అవకాశాలు ఉన్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఇది కేవలం ట్రయల్ రన్ మాత్రమేనని, వచ్చే వారం రోజుల్లో పూర్తిస్థాయి అమలుపై నిర్ణయం తీసుకుంటామని ట్రాఫిక్ అధికారులు చెబుతున్నారు. ట్రాఫిక్ డైవర్షన్స్‌పై నిరంతరం అవగాహన కల్పిస్తామని, పోలీసుల సూచనలు ప్రజలు తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# భారీగా పెరగనున్న మద్యం, బీర్ల ధరలు

హైద్రాబాద్:మద్యం ప్రియులకు బిగ్ షాక్. ప్రధాన బ్రాండ్ల ధరలు పెరగబోతున్నాయి. వేసవిలో పెరుగుతున్న వేడిమి కారణంగా బీర్లకు భారీ డిమాండ్ ఏర్పడింది. ఇరాన్ యుద్ధ ప్రభావం మద్యం తయారీ పైనా పడింది. దీంతో తయారీ కంపెనీలు ధరల పెంపుపై ప్రతిపాదనలు అందించాయి. యుద్ధం కొనసాగితే తమపై ఉత్పత్తి భారం పెరుగుతుందని.. ధరలు పెంచక తప్పదని తేల్చి చెప్పాయి. దీంతో, ఎక్కువగా వినియోగించే బ్రాండెడ్ మద్యం ధరలు పెరగటం ఖాయంగా కనిపిస్తోంది. మద్యం తయారీ కంటే, దానిని ప్యాక్ చేసే గాజు బాటిళ్ల తయారీ ఇప్పుడు కంపెనీలకు భారంగా మారింది. భారత్ తన సహజవాయువు అవసరాల కోసం 40% వరకు ఖతార్‌పైనే ఆధారపడుతుంది. యుద్ధం వల్ల గ్యాస్ సరఫరాకు ఆటంకం కలగడంతో కమర్షియల్ గ్యాస్ ధరలు ఆకాశాన్ని తాకాయి. నిజానికి బీర్ తయారీ కంటే దాని ప్యాకేజింగ్ వాటా 40 శాతం. కాగా, స్పిరిట్స్ (విస్కీ, బ్రాండీ తదితరాల్లో) ఇది 20 శాతం వరకు ఉంటుంది. గ్యాస్ సరఫరాకు ఆటంకం ఏర్పడటం వల్ల అది నేరుగా గాజు బాటిళ్ల తయారీపై ప్రభావం చూపుతుంది. ప్రస్తుతం పెరిగిన గ్యాస్ కష్టాలు, కమర్షియల్ గ్యాస్ ధరల వల్ల గాజు బాటిళ్ల ధర 15-20 శాతం పెరిగినట్లు ఇండియన్ మాల్ట్ విస్కీ అసోసియేషన్ డైరెక్టర్ జనరల్ రాజేశ్ చోప్రా అంటున్నారు. అంతర్జాతీయంగా రవాణా ఖర్చులు పెరగడం వల్ల కంపెనీలు అదనంగా 10-15% ధరలు పెంచాలని డిమాండ్ చేస్తున్నాయి. బీర్ కాన్ల తయారీకి వాడే అల్యూమినియం ధరలు కూడా 15% పెరగడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చింది. సాధారణంగా ఏప్రిల్ నుంచి జూన్ మధ్య వేసవి తాపానికి బీర్లకు ఫుల్ డిమాండ్ ఉంటుంది. అయితే ఈసారి గ్యాస్ లభ్యత తగ్గితే గాజు ఫర్నేస్‌లు పూర్తి సామర్థ్యంతో పని చేయలేవు. దీనివల్ల మార్కెట్‌లో బాటిళ్ల కొరత ఏర్పడే ప్రమాదం ఉంది. ప్రస్తుతం పరిశ్రమలో ఏడాదికి సుమారు 12 నుంచి 13 కోట్ల బాటిళ్ల కొరత ఇప్పటికే ఉంది. దీనివల్ల డిమాండ్‌కు తగ్గ సరఫరా లేక మార్కెట్‌లో బాటిళ్ల కొరత ఏర్పడే ప్రమాదం ఉంది. మొత్తానికి, పశ్చిమాసియా యుద్ధం సామాన్యుడి వంటింటి గ్యాస్ నుంచే కాకుండా, మందుబాబుల 'చిల్' అయ్యే ఆశలపై కూడా నీళ్లు చల్లుతోంది. పీక్ సీజన్‌లో సరఫరా తగ్గితే వినియోగదారులు తమకు నచ్చిన బ్రాండ్లు దొరక్క ఇబ్బంది పడక తప్పదు. ఈ గండం నుంచి గట్టెక్కేందుకు కొన్ని కంపెనీలు ముందస్తుగా ప్లాన్ చేస్తున్నాయి. పెరుగుతున్న ధరల కారణంగా మందుబాబులు ఇప్పుడు మద్యం తాగాలంటేనే భయపడే పరిస్థితులు ఎదురవుతున్నాయి.

## పార్టీ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

హైదరాబాద్, : సోమవారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ముందురోజు ఆదివారం హైదరాబాద్ కాచిగూడలోని తన నివాసంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ.. పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రతి బూత్, ప్రతి ప్రాంతంలో బీజేపీ జెండాను ఎగరవేసి, పార్టీ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు ఆయన మాజీ ఉపప్రధాని బాబూజగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా నిజాం కాలేజీ ఎదురుగా ఉన్న బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులార్పించారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవితాం తం పోరాడిన మహనీయుడు జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు పీడిత వర్గాల అభ్యున్నతి, కార్మికుల హక్కుల పరిరక్షణలో జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయమైనవని పేర్కొన్నారు.

Printed, Published and Owned by SAYED PASHA Printed at MUSKAN PRINTERS, H.No. 5-12-391/1/1, Srinivas Colony BTS Nalgonda, Dist. Nalgonda. Pin-508001, Telangana State,
Published From: MUSKAN PRINTERS, H.No. 5-12-391/1/1, Srinivas Colony BTS Nalgonda, Dist. Nalgonda. Pin-508001, Telangana State.
Editor: SAYED PASHA, RNI No. RNI NO. TElTEL 2010/34557, Cell: 9849758280